ప్రజాశక్తి
గురువారం 1 జూన్ 2023
5
శ్రీ సత్యసాయి





హిందూపురం ప్రచారజాతా ప్రారంభంలో ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

నేడు రైతు భరోసా

రూ.158 కోట్లు రైతుల ఖాతాల్లోకి



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సమయంలో రైతులు పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతు భరోసా డబ్బులను జమ చేయనుంది. రైతు భరోసా కింద రూ.7500 ఒక్కో రైతు ఖాతాకు జమ చేయనుంది. ఈ మేరకు ప్రకటన వెలువడింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని కర్నూలు జిల్లాలో ప్రారంభించనున్నారు. అనంతరం జిల్లాలోనూ రైతు భరోసా నిధుల విడుదల సంబంధించి కార్యక్రమాన్ని నిర్వహింంచనున్నారు.

కాస్త ఊరట

మే నెలలో వర్షాలొస్తుండటంతో రైతులు దుక్కులు దున్ని భూములను సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాల పంపిణీకి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను ప్రారంభించింది. అయితే చేతిలో చిల్లిగవ్వలేకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. విత్తనాలు కూడా కొనలేక అవస్థలు పడుతున్నారు. మే నెలలో ప్రతి ఏటా ఇచ్చే రైతు భరోసాపైనా ప్రకటనలేకుండా ఉండింది. ఇటువంటి సమయంలో శుక్రవారం నాడు ప్రభుత్వం రైతు భరోసా ఈనెల 30వ తేదిన ఇవ్వడానికి సిద్ధపడినట్టు ప్రకటన వచ్చింది. తరువాత రెండు రోజుల మార్పు తరువాత జూన్ ఒకటవ తేదికి మార్పు జరిగింది. సీజన్ ప్రారంభంలో భరోసా సాయం ఇవ్వడం రైతులకు కాస్త ఊరట లభించినట్టయింది. మొదటి విడత కింద ఇచ్చే రూ.7500 ఒక్కో రైతుకు ఇవ్వనున్నారు. దీంతో విత్తనాలు, దుక్కుల వరకైనా కొంత ఊరట లభించే అవకాశముంది.

అందనున్న రూ.158 కోట్లు

అనంతపురం జిల్లా వరకు చూస్తే 2,87,479 మంది రైతులు రైతు భరోసా కింద అర్హులుగానున్నారు. వీరందరికి కలిపి మొత్తం రూ.158.74 కోట్లు రైతు భరోసా కింద జిల్లాకు రానున్నాయి. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల ద్వారా లబ్ధిదారుల జాబితాలు సైతం సిద్ధం చేసియున్నారు. నియోజకవర్గాల వారీగా సైతం జాబితాలు సిద్ధంగానున్నాయి. గుంతకల్లు నియోజకవరర్గం పరిధిలో మొత్తం 29381 మంద రైతులు ఉన్నారు. వీరికి రూ.16.15 కోట్లు . కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో 53896 మంది రైతులకు రూ.29.64, రాప్తాడు నియోజకవర్గం పరిధిలో 24141 మంది రైతులకు రూ.13.27 కోట్లు, రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో రూ.44655 మంది రైతులకు రూ.24.56 కోట్లు, శింగనమల నియోజకవర్గం పరిధిలో 53635 మంది రైతులకు రూ.29.49 కోట్లు, తాడిపత్రి నియోజకవర్గం పరిధిలో 31923 మంది రైతులకు రూ.17.55 కోట్లు, ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో 49848 మంది రైతులకు రూ.27.41 కోట్లు రైతు భరోసా కింద రైతులకు సహాయం అందనుంది. దీంతోపాటు జనవరి నుంచి ఏప్రిల్, మే మాసాల్లో వడగండ్ల, గాలులకు పంటలు, ఉద్యానవన పంటలు రెండు దెబ్బతిన్నాయి. వీటికి సంబందించి కూడా పరిహారాన్ని రూ.8 కోట్ల వరకు జిల్లాకు రానుంది. దీంతపాటు పరిహారం కూడా అందించనున్నారు.

మున్సిపల్ కార్మికులతో వెట్టిచాకిరీ

ఒక్క హామీనీ అమలు చేయని వైసిపి ప్రభుత్వం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

హిందూపురం మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర జీపుజాతా ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా, పనిభారంతో ప్రభుత్వాలు వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పాదయాత్ర, ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర స్థాయి జీపుజాతా శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో బుధవారం ప్రారంభం అయ్యింది. జాతాను ధనలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. మొదటి రోజు హిందూపురం, పెనుకొండ, పట్టపర్తి, ధర్మవరం మీదుగా అనంతపురం చేరుకుంది. జాతా ప్రారంభం సందర్భంగా హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జగదీష్ అధ్యక్షతన బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర నాయకులు ముత్యాలరావు, నాగేంద్ర కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడ్పీ శ్రీనివాసులు, ఈఎస్.వెంకటేష్, అనంత జిల్లా నాయకులు ఏటీఎం నాగరాజు, ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 123 కార్పొరేషన్, మున్సిపాల్టీ, నగర పంచాయతీల్లో దాదాపు 40 వేల మందికి పైగా కాంట్రాక్ట్ అవుటోసోర్సింగ్ కార్మికులు, పదివేల మందికి పైగా సిపిఎస్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వీరందరికీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలు, అంతకు మునుపు జరిగిన పాదయాత్రలో అనేక హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినప్పటికీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అవుట్‌సోర్సింగ్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. మున్సిపల్ కార్మికులు పనిచేసేందుకు అవసరమైన పనిముట్లను సైతం ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. పెరిగిన పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచడం లేదన్నారు. ప్రభుతవం ఈ సమస్యలపై స్పందించాలన్నారు. కార్మికులందరికీ 010 పద్దు ద్వారా జీతాలివ్వాలన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి, ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ హామీలను అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కార్మికుల కోసం చేపట్టిన జాపుజాతా హిందూపురంలో బయల్దేరి ఈనెల 9వ తేదీన విజయవాడకు చేరుకుంటుందన్నారు. జూన్ 9వ తేదీన రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్మికులతో కలిసి విజయవాడలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు ఆనంద్, సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, మల్లికార్జున, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలెందుకు..?

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలే చర్చిం చుకోలేదని, కొన్ని చర్చించిన వాటిని ఇంతవరకు పరిష్కారం దిశగా అధికారులు చొరవ చూపలేదని పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తాత్కాలిక చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది అజెండాలోని అంశాలను చదివి వినిపించగా కౌన్సిలర్లు తీర్మానించారు. అనంతరం 7వ వార్డులోని కేశవనగర్లో ఇటీవలకాలంలో కుక్కలబెడద అధికంగా ఉన్నాయని, ఈ రోజు కూడా బాలికపై మూడు కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ గడ్డం వరలక్ష్మి కోరారు. ప్రతి సోమవారం సచివాలయాల్లో సిబ్బంది కనీసం రెండు గంటలైన అందుబాటులో ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని సచివాలయంలో సిబ్బంది ఉండకపోవడం వల్ల చిన్నచిన్న సమస్యలు కూడా కౌన్సిల్ సమావేశంలో చర్చించుకోవాల్సి వస్తోందని 18వ వార్డు కౌన్సిలర్ గజ్జలశివ అన్నారు. అలాగే పలువురు సభ్యులు తమ వార్డుల పరిధిలోని సమస్లను సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఆర్వో ఆనంద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్‌బాషా, ఇతర శాఖల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తాత్కాలిక చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

స్పీకర్ వ్యాఖ్యలు సరికాదు : బికె

ప్రజాశక్తి -పెనుకొండ

చంద్రబాబుపై స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలను టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి తీవ్రంగా ఖండించారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. తమ్మినేని చేసిన వ్యాఖ్యలు స్పీకర్ పదవికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. ఉన్నతమైన పదవిలో ఉండి తనకు రాజకీయ బిక్ష పెట్టి, మంత్రి స్థానం కల్పించిన చంద్రబాబునాయుడు పై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ నుండి నాయకుడిగా ఎదిగిన విషయం మరిచిపోకూడదని వ్యాఖ్యానించారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడు విజయవంతం అవడంతో పాటు మేనిఫెస్టో ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు ప్రజలు జేజేలు పలుకడంతో వైసిపి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. అందులో భాగంగానే చంద్రబాబు పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రామకృష్ణప్ప, రొద్దం కొట్టాల నారప్ప, మండల కన్వీనర్ సిద్దయ్య, పట్టణ కన్వీనర్ రవిశంకర్ , పుల్లగుర్ల శ్రీనివాసులు, కన్నా స్వామి, పాలడుగు చంద్ర, హుజూర్లా ఖాన్, జావేద్, వాజిద్, రియాజ్, అనిల్ కుమార్, జిలాన్, కటికల కన్నా, ఇటికల బాబయ్య, గోని పేట సర్పంచి నాగరాజు, పోతిరెడ్డి, నాగప్ప, మాజీ సర్పంచి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున పార్థసారథి

రసవత్తరంగా క్రికెట్ టోర్నీ

ధర్మవరం టౌన్ : పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ధర్మవరం, రాప్తాడు సూపర్ లీగ్ క్రికెట్ టోర్నీ 8వ రోజు బుధవారం రసవత్తరంగా కొనసాగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పణికుమార్, మేకలరామాంజినేయులు, రాం పురంశీన, కేశగాళ్ల శ్రీనివాసులు క్రీడాకారులను పరిచయం చేసుకుని మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొట్టుకిష్ట, గోసల శ్రీరాములు, కేతినేని రాజు, తోటవాసుదేవ, ఓంప్రకాశ్, చిన్నూరు విజయ్ చౌదరి,అమరాసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కరాటే శిక్షణ

కదిరి టౌన్ : ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి కోచింగ్ క్యాంపు నిర్వహించారు. కదిరిలో మాస్టర్ షాకిర్ ఆధ్వర్యంలో మే 1 వ తేదీ నుండి మే 31 వరకు జరిగిన వేసవికాల ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం బుధవారం కదిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ వేసవికాల శిక్షణలో విద్యార్థులకు అవసరమైన వ్యాయమాలు, ఆత్మరక్షణ విద్యను విద్యార్థులకు నేర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపి పోలీస్ అకాడమీ కరాటే కోచ్, ఎక్సమినర్ మురళీకృష్ణ రెడ్డి, మాస్టర్ అక్బర్ అలీ హాజరై పర్యవేక్షణలో విద్యార్థులు నేర్చుకున్న కరాటే విద్య ప్రతిభను పరీక్షించారు అనంతరం జూనియర్,సీనియర్ విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ గ్రేడింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్‌స్ట్రక్టర్లు రంజిత్, చాందిని, అలైహి వసల్లం, మహమ్మద్ కైఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

8న ధర్మవరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నిక

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో సాధారణ ఖాళీలుగా ఏర్పడ్డ చైర్మన్, వైస్‌చైర్మన్ల ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ధర్మవరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికను జూన్ 8వతేదీన నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు జూన్ 4న కౌన్సిలర్లకు, ఇతర సభ్యులకు నోటీసులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

పొగాకు వాడకం ప్రమాదకరం



పుట్టపర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

పుట్టపర్తి రూరల్: ధూమపానం వలన ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయని జిల్లా వైద్యాధికారి ఎస్‌వి కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం సత్యసాయి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి, పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ధూమపానం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య, ఎన్‌సిడిసిడి అధికారి డాక్టర్ నివేదిత, డిపిఎంఒ, డిఎంఒ కుల్లాయప్ప నాయక్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి తదితరులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గుడిబండ : పొగాకు వాడటం ప్రమాదకరమని గుడిబండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు సౌందర్య, వెంగల్‌రావు అన్నారు. గుడిబండలో పిహెచ్‌సి అధికారులు. వైద్య సిబ్బంది ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిగి : పొగాకు వినియోగం వల్ల ప్రస్తుత సమాజంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని జిల్లా కార్యక్రమాల పర్యవేక్షణఅధికారి, డాక్టర్ కెసికె.నాయక్ వెల్లడించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని పరిగి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్.నవీన, డాక్టర్.స్వరూపరెడ్డి, డాక్టర్ సురేష్, డాక్టర్.రూబి పర్యవేక్షకులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి మానవహారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పరిగి ఇండియన్ గార్మెంట్స్ యాజమాన్య సభ్యులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

లేపాక్షి : పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో బుధవారం లేపాక్షిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ హుస్సేన్ బీ, ఎంపిహెచ్ఒ సుదర్శన్ బాబు, సుబ్రమణ్యం, భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజరు గోవిందప్ప, హెల్త్ , ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : పొగాకు, గుట్కాలను మానితే క్యాన్సర్ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగిరెడ్డి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బత్తలపల్లిలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు చంద్రశేఖర్‌రెడ్డి, నారమ్మ, గౌరమ్మ, ఆశా వర్కర్లు, నర్సింగ్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నరేష్ కుమార్, డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మనోహర్ రెడ్డి, సిబ్బంది వెంకటసుబ్బమ్మ, రవీంద్ర, రత్నమ్మ, అనిల్, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణ పనులు ప్రారంభం

పెనుకొండ : బెంగుళూరు వైపు వెళ్ళడానికి ఎన్ హెచ్ 44వ జాతీయ రహదారిలోని వై జంక్షన్ దగ్గర బస్సులు కోసం వేచి చూసే ప్రజల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే శంకర్ నారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫారుక్ ఖాన్, కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, ఎఇ రాజేంద్ర, వైస్ చైర్మన్ సునీల్ కుమార్, కౌన్సిలర్లు మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్ల పరిశీలన

రొళ్ల : మండలానికి చేరుకున్న జగనన్న విద్యా కానుక కిట్లను ఎంఇఒ శ్రీధర్ బుధవారం పరిశీలించారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బెల్ట్ తదితర వాటిని పరిశీలించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

హిందూపురం : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేసే బాధ్యత వార్డు వాలంటీర్ల ఉందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. బుధవారం తన వార్డులో ప్రతిభ కనబర్చిన వార్డు వాలంటీర్లకు ఆమె ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం : ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ డవలప్‌మెంట్ ఉచిత కోర్సులకు ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి అబ్దుల్ కయ్యం తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీడ్ యాప్, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ ,అసోసియేట్ డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ శిక్షణ మూడు నెలలపాటు నిర్వహిస్తారని ఆసక్తిగల విద్యార్థులు తమ ఆధార్ కార్డు తో సిల్క్ హబ్ కోఆర్డినేటర్ విజయభారతిని సంప్రదించాలని కోరారు.

బిజెపికి అల్లర్లే ముఖ్యం : కాంగ్రెస్

ప్రజాశక్తి-హిందూపురం

బిజెపి నాయకులకు అధికారం కన్నా అల్లర్లే ముఖ్యమని, అందుకోసమే వారు అధికారంలో ఉన్న మణిపూర్‌లో ప్రజలపై దాడులకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు బాలాజీ మనోహర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం మాట్లాడుతు కేంద్రంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో అభద్రతా భావం పెరుగుతోందన్నారు. దీనిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి వన్నె తెచ్చి బంగారు పతకాలు సాధించిన రెజ్లింగ్ ఆడ పడుచులపై లైంగిక వేదింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని దేశ వ్యాప్తంగా డిమెండ్ చేస్తున్నప్పటికి మోడీలో చలనం లేదన్నారు. ప్రజలు ఇప్పటికైన మేల్కొని కర్నాటక ప్రజల తరహాలో ప్రజలు బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు అక్రమ్, గంగాధర్, అమానూల్లా, మహబూబ్ బాషా, రామాంజినేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రేషన్‌షాపుల్లో రాగులు పంపిణీ

రొద్దం : పభుత్వ చౌక దుకాణాలలో అందిస్తున్న బియ్యం తోపాటు కిలో బియ్యం బదులుగా కిలో రాగులు పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ అనంతచారి తెలిపారు. ఈ రాగులు పౌష్టిక ఆహారం కోసం ప్రభుత్వం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

మెరుగైన వైద్యసేవలే లక్ష్యం


ప్రజాశక్తి - కదిరి అర్బన్

మెరుగైన వైద్యసేవలే లక్ష్యంగా పనిచేస్తానని సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నూతన సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో ప్రభుత్వ వైద్యశాలలో మరింత మెరుగైన వైద్యసేలందిస్తామని చెప్పారు.

పనులు చేయని గుత్తేదారులను బ్లాక్ లిస్టులో పెట్టండి

ప్రజాశక్తి-హిందూపురం

పనులు చేయని గుత్తేదారులను బ్లాక్‌లిస్టులో పెట్టాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన పురపాలక సంఘ సాధారణ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 67 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి నెల కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులకు కౌన్సిల్ అమోదం తెలుపుతుంటే గుత్తేదారులు సిండికేట్‌గా మారి ఎస్టిమేషన్ కన్న ఐదు శాతం ఎక్కువగా టెండర్ వేస్తున్నారని అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి గుత్తేదారులను బ్లాక్ లీస్టులో పెట్టాలని కొంత మంది కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. 25 వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఇప్పటి వరకు తన వార్డులో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్ట లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ అసీఫ్ మాట్లాడుతు అజెండాలో వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చూపిస్తున్నారని క్షేత్ర స్థాయిలో జరగడం లేదని అన్నారు. రోడ్డు పేరు మార్చే విషయంలో కొంత మంది కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కమిషనర్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సమస్యలను విసమావేశం దృష్టికి తెస్తున్న కౌన్సిలర్లు

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

గుడిబండ : గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారి కమలనాభరావుకోరారు. మే 8వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన చెపాపరు. ఈ శిక్షణలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, పత్రికలు చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వీటి వల్ల విద్యార్థుల్లో పరిజ్ఞానాన్ని పెంపొందుతుందన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

బాధితుడికి ఆర్థికసాయం

ఓబుల దేవర చెరువు : మండల పరిధిలోని నారప్ప గారి పల్లి లో చెందిన గొర్రెల కాపరి మల్లప్పకు చెందిన గొర్రెల మందపై మంగళవారం సాయంత్రం కుక్కలు దాడిచేయడంతో 20 గొర్రెలు మృతిచెందాయి, మరో 14 గాయపడ్డాయి. విషయం తెలిసిన టిడిపి పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వెంటనే స్పందించారు. మృతనాస్థలన్ని సందర్శించి బాధితుడిని పరామర్శించారు. తనవంతు సాయంగా రూ. 5వేలను అందజేశారు. ఈసందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ బాధితుడికి రూ 3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిజాం వలి, మీసేవ సుధాకర్, వెంకటాపురం ఎంపీటీసీ శ్రీనివాసులు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు ఒబుల్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని ఆదుకోవాలి : ఓడి చెరువు మండలం నారప్ప గారి పల్లి లో కుక్కల దాడికి 20 గొర్రెలు మృతిచెందడంతో బాధితుడు తీవ్రంగా నష్టపోయాడని అతడిని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రమాద సంఘటనను తెలుసుకున్న మాజీ మంత్రి విజయవాడ నుంచి ఫోన్ ద్వారా బాధితుడిని పరామర్శించారు. ప్రభుత్వం తక్షణమే బాధితుడికి తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిడిపి తరఫున బాధితుడిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పెనుకొండ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సారథ్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మొదటి మేనిఫెస్టో విడుదల చేయడంతో టీడీపీ మహిళా నాయకులు బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారథి ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయమ్మ, రాష్ట్ర అంగన్వాడీ సాధికార కమిటీ ఉపాధ్యక్షురాలు నాగమణి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనురాధ, నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి బేబీ, ప్రభావతి, సుజాత, జయమ్మ సువర్ణమ్మ, రత్నమ్మ, బి. నాగమణి, గంగరత్నమ్మ, మంగమ్మ, శిల్పా, నాగేశ్వరి, రమణమ్మ, చంద్రకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

లేపాక్షి : లేపాక్షి మండల వ్యాప్తంగా బుధవారం నాటికి 1287 మంది రైతులకు గాను 929 క్వింటాళ్ల సబ్సిడీ విత్తన వేరుశనగను పంపిణీ చేసినట్లు ఎ. శ్రీ లత తెలిపారు. అర్హులైన రైతులందరికీ విత్తన వేరుశనగ అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నారాయణస్వామి , అంజన్ రెడ్డి తదితరులతో పాటు డిప్యూటీ తహశీల్దార్ కుమార్, ఆర్ఐ శివన్న, విలేజ్ అగ్రి అడ్వైజరీ చైర్మన్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండల వ్యాప్తంగా ఆయా ఆర్‌బికెల్లో సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్‌బికెలో వ్యవసాయ అధికారి విజయభారతి, ఎంపీడీవో సరస్వతి ఆధ్వర్యంలో రైతులకు విత్తన వేరుశనగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం స్థానిక వైసిపి ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 1376 మంది రైతులు 1106 క్వింటాళ్ల సబ్సిడీ వేరుశనగ కు నమోదు చేసుకున్నారని అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఆర్‌బికెల్లో 1300 క్వింటాళ్ల వేరుశనగ అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ అధికారి వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య, వైసిపి మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, నాగరాజు యాదవ్ ఎంపిటిసి రాఘవేంద్రరెడ్డి, నాయకులు హరి, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

గోరంట్ల రూరల్ : మండలంలోని కొత్త బయన్నపల్లిలో మంగళవారం రాత్రి గాలివాన బీభత్సానికి చెట్లు ట్రాన్స్‌ఫార్మర్‌పై పడి కాలిపోయింది. స్పందించిన సర్పంచి ప్రభాకర్ రావు విద్యుత్ అధికారులతో సంప్రదించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తుల హర్షం వ్యక్తం చేశారు.

బాధితులకు పరామర్శ

బత్తలపల్లి : ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బుధవారం మండలంలోని పలు గ్రామాలలో తన అనుచరులతో కలసి పర్యటించారు. మండలంలోని మాల్యవంతం గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బత్తలపల్లి కి చెందిన దేవరకొండ సూరప్పను పరామర్శించారు. రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సూరప్పను పరామర్శించి ఆసుపత్రి ఖర్చులకు తనవంతు సాయంగా రూ.15వేలను అందజేశారు. రామాపురం గ్రామానికి చెందిన మాదినేని ఆంజనేయులు కుమారుడు సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి చెన్నకేశవులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న గోనుగుంట్ల సూర్యనారాయణ గ్రామానికి వెళ్లి మృతునిచిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకులేటి వీరనారప్ప, మంజునాథ, బోయపాటి ఈశ్వరయ్య, రామ్మూర్తి నాయుడు, ఎం. చెర్లోపల్లి వెంకటచౌదరి, రామలింగం, ఈశ్వర్ రెడ్డి, తారక్,మాలపాటి ఆదినారాయణ, దేవేందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

గుడిబండ : మండల పరిధిలోని మోరుబాగల్ యూనియన్ బ్యాంక్‌లో బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న లోకేష్ కర్నాటకకు బదిలీ అయిన సందర్భంగా ఆయనను బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్యాంక్ మేనేజర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నూతన మేనేజర్ ఉదయ్ కుమార్, క్యాషియర్ రవికుమార్, ఇలియాజ్, ఫీల్డ్‌ఆఫీసర్‌ఉమాదేవి, సర్పంచులు తిప్పేస్వామి, రంగస్వామి, నాగరాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించినప్పుడే గుర్తింపు

బత్తలపల్లి : ఉద్యోగులు ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ట్రాన్స్‌కో ఎస్ఇ సురేంద్ర అన్నారు. బత్తలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పోట్లమర్రి ఎఎల్ఎం భాస్కర్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా బుధవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో ఎఇ శివయ్య అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఇ సురేంద్ర, డిఇఇ రఘు, బుక్కరాయసముద్రం ఎఇ బిల్లే ప్రతాప్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధుల్లో భాగంగా మంచి సేవలు అందించినప్పుడు ప్రజల్లో వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈసందర్భంగా భాస్కర్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఎసీ పోతులయ్య, పోట్టమర్రి, వేలూరుడుగు గ్రామాలకు చెందిన రైతులు, ఉపాధ్యాయులు, ట్రాన్స్‌కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు సజావుగా నిర్వహించండి

కొత్తచెరువు : ఉపాధ్యాయుల బదిలీలను సజావుగా నిర్వహించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా జోన్ కు సంబంధించి కొత్త చెరువులో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అసంబద్ధతలను సరిచేయాలని కోరారు. జీవో నెంబర్ 117 ను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ, సాయి, శివ, హరిప్రసాద్, చలపతి, భాస్కర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల నాణ్యతను పరిశీలిస్తున్న నాయకులు

నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయండి

ప్రజాశక్తి -పెనుకొండ

రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు విమర్శించారు. పెనుకొండలోని వ్యవసాయ గోదాములో నిల్వ ఉన్న వేరుశెనగ విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు హరి మాట్లాడుతూ రైతులనుంచి సేకరించిన విత్తనాలను శుద్ధి చేయకుండా అలాగే పంపిణీ చేయడం వలన బస్తాలలో చెత్త చెదారం పెరుకు పోయిందన్నారు. నాణ్యమైన విత్తనాలను సకాలంలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, వ్యకాసం జిల్లా కమిటి సభ్యులు గంగాధర్, తిప్పన్న, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

'చెమటచుక్క' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల పరిధిలోని హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన యువకవి, శ్రీ కళావేదిక రాష్ట్ర యువజన అధ్యక్షులు,పలు ప్రపంచ రికార్డులు, అవార్డుల గ్రహీత వడ్డి సుధాకర్ రాసిన చెమటచుక్క పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. కవి, ఉపాధ్యాయుడు రాయపాటీ శివయ్య చేతుల మీదుగా ఈపుస్తకాన్ని చిలమత్తూరులో బుధవారం ఆవిష్కరించారు. పలు సామాజిక అంశాలపై కవిత్వాన్ని రాసి ,పేదల పక్షాన నిలిచిన కవిగా వడ్డి సుధాకర్ నిలిచారని వారు కొనియాడారు. శ్రమజీవుల జీవన విధానాన్ని ఒడిదడుకులను కన్నీరు తెప్పించే యదార్థాలను ఈ పుస్తకంలో కళ్లకు కట్టినట్లు వర్ణించారని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శివకుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, అలీముల్లా, శ్రీనివాసులు, లక్ష్మీపతి, సురేష్ కుమార్, పోలీస్ సిబ్బంది విజయ్ కుమార్ నాయక్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ చేస్తున్న ప్రముఖులు

నేరాలు ఘోరాలు

బావిలో పడి తెలంగాణ యువకుడు మృతి

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని కప్పల బండ సమీపంలోని వ్యవసాయ బావిలో తెలంగాణకు చెందిన యువకుడు బుధవారం పడి మృతిచెందాడు. మృతునివద్ద లభించిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా కుడిశాలకుంట గ్రామపంచాయతీ హలావత్ సుమన్‌గా గుర్తించారు. ఇతను పుట్టపర్తికి పని నిమిత్తమై వచ్చి వ్యవసాయ బావి వద్దకు ఈతకు వెళ్లి మృతి చెందినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పుట్టపర్తి రూరల్ పోలీసులు తెలిపారు.

ఆలయంలో చోరీ

హిందూపురం : హిందూపురం రూరల్ మండలం కె బసవనపల్లి సమీపంలో ఉన్నా అయ్యప్ప ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. హిందూపురం- బెంగళూరు ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ ద్వారాలను దుండగులు పగలగొట్టి ప్రవేశించారు. గర్భగుడిలో స్వామివారికి అలంకరించిన వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. హుండీ తాళాలు బలంగా ఉండడంతో వదిలిపెట్టి వెళ్ళిపోయారు. హుండీ పగలగొట్టి ఉంటే భారీ నగదు ఎత్తుకెళ్లేవారని స్థానికులు చెబుతున్నారు. చోరీపై ఆలయ కమిటీ సభ్యులు రూరల్ పోలీసులకు సమచారం ఇవ్వడంతో సిఐ కృష్ణారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సిసి ఫుటేజ్ పరిశీలించి చోరీకి పాల్పడిన వారిని త్వరలో పట్టుకుంటామన్నారు.

కుక్కల దాడిలో బాలికకు గాయాలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కేశవనగర్ లో బుధవారం ఉదయం ఓబాలికపై మూడు కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. కేశవనగర్‌కు చెందిన గురుప్రసాద్ కుమార్తె కావ్యఅనే బాలిక అంగడికి వెళ్తుంటే మూడు కుక్కలు వెంటబడి దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో తల్లిదండ్రులు, స్థానికులు ఆ బాలికను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమచికిత్సలు చేశారు. కేశవనగర్‌లో ఇటీవలకాలంలో కుక్కలు అధికమయ్యాయని, వారం రోజుల క్రితం ఓ వృద్ధుడిపై కూడా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని స్థానికులు వాపోయారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

లేపాక్షి :మండల కేంద్రం లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందింది. తిమ్మాగానిపల్లికి చెందిన ఆనందమ్మ (47)అనే మహిళను చిలమత్తూరు వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైంది. స్థానికులు వెంటనే హిందూపురం ఆసుపత్రి కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆనందమ్మ బ్యాంకుపనికోసం లేపాక్షికి వచ్చి ప్రమాదానికి గురై మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

ట్రాక్టర్ చోరీ

రొళ్ల : మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో ఓ రైతుకు చెందిన ట్రాక్టర్ చోరీకి గురైంది. రైతు శ్రీనివాస్ కు చెందిన 2019 మోడల్ గల మహీంద్రా ట్రాక్టర్ తో పాటు కల్టీవేటర్‌ను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లారు. ఈ ఘటనపై రొళ్ల పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయనున్నట్లు బాధితుడు శ్రీనివాస్ తెలిపారు.

కౌన్సిల్‌మీట్‌లో అధికార పార్టీ కౌన్సిలర్ నిరసన



నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్

ప్రజాశక్తి - కదిరి టౌన్

స్థానిక మున్సిపాలిటీలో బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికారపార్టీ కౌన్సిలర్ నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజీమున్నీసా సాదిక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో అధికారపార్టీకి చెందిన 10 వ వార్డు కౌన్సిలర్ కెఎస్ దిల్షాదున్నిసా బహవుద్దీన్ నిరసన వ్యక్తం చేశారు. తమ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారుల తీరుకు ఆమె నిరసన వ్యక్తం చేశారు. వాలంటీర్లను అధికారులు ఏకపక్షంగా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయంపై గత సమావేశంలో ప్రస్తావించినా ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవన్నారు. ఇదే విషయంపై అవార్డు ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కూడా చేపట్టామన్నారు. అప్పుడు అధికారులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తమ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ´దో వార్డు లో ఇంత వరకు ఒక్క రూపాయి అభివృద్ధి పని కూడ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధి ప్రోద్భలంతో తన వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులు కావాలని పరిష్కరించడం లేదని ఆరపించారు. వార్డు లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న ఇద్దరు వాలంటీర్లను ఉద్దేశ్య పూర్వకంగా తొలగించారని విమర్శించారు. వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని, డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన వాలంటీర్‌ను తొలగించాలని కోరారు. ఈసందర్భంగా కౌన్సిలర్ నేలపై కూర్చుని నిరసన తెలిపారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

పెనుకొండ : పెనుకొండ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పర్యాటక పోరాట కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది జె. ప్రతాప రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఆంధ్ర ప్రదేశ్ టూరిజం సిఇఒ కన్నబాబు ని విజయవాడలో బుధవారం కలసి వినతి పత్రం సమర్పించారు. పెనుకొండ కొండ పైకి 2వ కిలోమీటర్ నుండి 6వ కిలోమీటర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని 1వ కిలోమీటరు నుండి 2వ కిలోమీటర్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి 2 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా బేస్ క్యాంపు నుండి ఎన్‌హెచ్ 44కు ఒక్క కిలోమీటర్ పొడవు ఉందని తిరువెంగలరాయలు చెరువు కట్ట మీదుగా బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి అంచనాలు తయారు చేసి,నిధులు మంజూరు చేయాలని కోరారు. కొండ పైకి విద్యుత్ లైన్, తాగునీటి సరఫరా పైపు లైన్, బేస్ క్యాంపు నుండి దేవాలయం వరకు రోప్ వే నిర్మాణం కోసం అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేయాలని కోరారు. దేవాలయం నిర్మాణ పనులను ప్రారంభించడానికి నీరు,విద్యుత్ చాలా అవసరం ఉందని కావున ఈ రెండు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు.



సమస్యలు విన్నవిస్తున్న న్యాయవాది ప్రతాప్‌రెడ్డి

హక్కులను సద్వినియోగం చేసుకుందాం

ప్రజాశక్తి - కదిరి అర్బన్

మనకున్న హక్కులను మనం సద్వినియోగం చేసుకొని న్యాయపరమైన విధానాన్ని పొంది పలువురికి అవగాహన కల్పించే విధంగా ఉండాలని ఎన్‌హెచ్‌ఆర్‌పిఎఫ్ సత్యసాయి జిల్లా నూతన అధ్యక్షులు మహమ్మద్ షాకీర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ గాండ్ల కళ్యాణ మండపంలో బుధవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ కార్య దర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్. బిఎస్ కృష్ణారెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గా చిట్వేల్ మహమ్మద్ షాకీర్‌ని ప్రమాణ స్వీకారం చేయించారు.ఇతర కార్యవర్గ సభ్యులతోకూడ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధికారి ప్రతినిధి కాంతి జాన్‌వెస్లీ , రాయలసీమ కన్వీనర్ కోటారి విక్టర్ డ్యానియల్, , ప్రధాన కార్యదర్శి డాక్టర్ విల్సన్ , ఉమ్మడి అనంతపురం జిల్లా కన్వీనర్ జి నాగార్జున , జోనల్ కార్మిక ఐక్యవేదిక అధ్యక్షులు జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న మహ్మద్ షాకీర్

'ఉపాధి'లో అక్రమాలు అవాస్తవం : వైసిపి

'ప్రజాశక్తి-కనగానపల్లి

కనగానపల్లి మండలంలో జరిగిన జాతీయ ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగాయన్నది అవాస్తవమని కనగానపల్లి ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతిప్రసాద్ తెలిపారు. ఇదంతా టిడిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారమని అన్నారు. ఈ మేరకు వైసిపి నాయకులతో కలసి మండలంలోని తగరకుంట గ్రామంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో భారీగా అవకతవకలు జరిగాయంటూ రెండు రోజులుగా జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోనాపురం గ్రామంలోని కొన్ని వర్గ విభేదాల వల్ల జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకొని తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ఉపాధి పనులపై ప్రతి సంవత్సరం అధికారులు సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నారని ఇందులో ఎక్కడా అవినీతి జరిగినట్లు బయట పడలేదని గుర్తు చేశారు. ఈ సమావేశంలో మండలకన్వీనర్ అమర్ నాథ్ రెడ్డి, నాయకులు గంగుల సుధీర్ రెడ్డి, ప్రభాకర్, క్రిష్ణారెడ్డి, అంకె ఆశోక్, ముక్తాపురం రమణారెడ్డి, పెద్దిరెడ్డి, నాగభూషణ, అనిల్, నారాయణరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు : ఆర్డీవో

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో భాగ్యరేఖ హెచ్చరించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమ మట్టి తరలింపుపై ఫిర్యాదులు రావడం, పలు పత్రికలలో కథనాలు ప్రచురించడంతో ఆమె స్పందించారు. ఆర్డీవో ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది కర్ణాటక నాగేపల్లి, ఎద్దుల కొండ, తదితర ప్రాంతాలకు బుధవారం వెళ్లి మట్టి తరలించిన తీరును పరిశీలించారు. అక్రమ మట్టి తరలింపు జరుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ భూములలో ఎక్కడపడితే అక్కడ మట్టిని త్రవ్వి తరలిస్తే సంబంధిత వ్యక్తులను వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మట్టి తోలుకోవడానికి అనుమతి తప్పనిసరిగా ఉండాలని అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అలా దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి మైన్స్ అండ్ జియాలజీకి ఆమోదం కోసం పంపి అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు.



మట్టి తవ్వకాల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు



సిఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున పాముదుర్తి ఇంద్రజిత్‌రెడ్డి దంపతులు

సిఎంను కలిసిన 'పాముదుర్తి'

ప్రజాశక్తి బుక్కపట్నం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి కుమారుడు పాముదుర్తి ఇంద్రజిత్‌రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడలోని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఇంద్రజిత్‌రెడ్డి దంపతులు ముఖ్యమంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో తమకు ఒక అవకాశం కల్పించాలని తమ తండ్రి రవీంద్రారెడ్డి గోరంట్ల శాసనసభ్యులుగా ప్రజల్లో ఆదరణ, విశ్వాసం పొందారని వివరించినట్లు ఇంద్రజిత్‌రెడ్డి తెలిపారు. తమకు టికెట్ కేటాయిస్తే తప్పక విజయం సాధిస్తామని చెప్పినట్లు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పుట్టపర్తి నియోజవర్గ పరిస్థితి, వివిధ పార్టీల పరిస్థితి ఆరా తీశారని చెప్పారు. పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొనాలని తనకు తెలిపినట్లు ఇంద్రజిత్ రెడ్డి తెలిపారు.

కొనసాగిన రిలే దీక్షలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఏపీ ఉద్యోగుల సంఘం, శ్రీ సత్య సాయి జిల్లా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ముందు రెండవ రోజు రిలే దీక్షలు బుధవారం కొనసాగాయి. ఈ సందర్భంగా ఏపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఏపీ జెఎసి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు మైనుద్దీన్ మాట్లాడుతూ ఉద్యోగులతో ప్రభుత్వం చెలగాటమాడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించడంలో నాన్చుడు ధోరణి అవలంభించడం తగదన్నారు. ఇలా కొనసాగితే భవిష్యత్తులో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ సెక్రెటరీ నరసింహులు, ఏపీఎస్‌ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగార్జున్ రెడ్డి, సయ్యద్ బాబా, ఉమామహేశ్వరరావు, వైద్య విద్య, రెవెన్యూ సంఘాలు, గ్రామ సచివాలయ ,ఉద్యోగుల సంఘం, విఆర్ఎల సంఘం నాయకులు, జిల్లాలోని పలు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కరువు

ప్రజాశక్తి - అమరాపురం

అమృత్ సరోవర్ పథకం కింద మండలంలోని ఉప్పర్లపల్లి చెరువులో పూడిక తీత పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి. పనులు చేసే చోట కూలీలకు కనీసం నీడ, నీటి వసతి కల్పించలేదని పలువురు కూలీలు వాపోతున్నారు. పూడికతీత పనుల్లో తీసిన మట్టిని రైతుల పొలాలకు తరలించే విషయంలో కూడా అధికారులు అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

నాలుగేళ్లలో వైసిపి చేసింది శూన్యం : నిమ్మల

ప్రజాశక్తి - కొత్తచెరువు

జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని జగన్‌పాలనతో ప్రజలు విసుగు చెందుతున్నారని మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప విమర్శించారు. ఈ మేరకు కొత్తచెరువులోని ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాన్ని ఉంచాడన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్లపల్లి కిష్టప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనాథ్, రమేష్, లోచర్ల పెద్దన్న, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.